RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 301 | సోమవారం 02 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## సరైన సమయంలో సరైన వ్యక్తులకు పదవులు వస్తాయి




ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో అధిష్టానానికి తెలుస

అధికార పార్టీ నేతల్లో ఉన్న విబేధాలు, వారి మధ్య నెలకొన్న సమస్యలను సరిదిద్దే పనిలో పడ్డారు మీనాక్షి.

మొన్నటి కమిటీలలో నా పేరు లేదు అంటే.. మరో కమిటీలో అవకాశం ఉంటుందేమో

ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు

## రుణాల పంపిణీకి
# సర్వం సిద్ధం

- రుణాలకు అర్హత సాధించిన లక్ష మందికి రుణ మంజూరు
- లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను అందించనున్నారు
- శిక్షణ జూన్ 10 నుంచి 15 వరకు, యూనిట్ల గ్రౌండింగ్ జూన్ 15 నుంచి ప్రారంభం
- ఈ ఏడాది స్కీమ్ కింద 5 లక్షల మందికి మొత్తం బడ్జెట్ రూ.6,000 కోట్లతో లబ్ధిచేకూరనుంది




తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో భాగంగా జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను అందించనున్నారు. శిక్షణ జూన్ 10 నుంచి 15 వరకు, యూనిట్ల గ్రౌండింగ్ జూన్ 15 నుంచి ప్రారంభం కానుంది. లబ్ధిదారుల తుది జాబితా బ్యాంకుల నుంచి వచ్చి, ఇన్‌చార్జ్ మంత్రుల ఆమోదంతో కలెక్టర్లకు చేరినట్టు ఎస్సీ వెల్ఫేర్ అధికారులు తెలిపారు. మొదటి దశలో రూ.50,000, రూ. లక్ష వరకు రుణాలకు అర్హత సాధించిన లక్ష మందికి రుణ మంజూరు పత్రాలు - మిగతా 2 లో

## ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని
# యుద్ధ విమానాలు కూలిపోయాయి

- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత యుద్ధ విమానం రఫేల్ కూలిపోయినట్లు వార్తలు
- కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్
- యుద్ధ విమానం రఫేల్ కూలిపోయినట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి
- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ స్వయంగా ఈ విషయాన్ని ధ్రువీకరించారు
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



ఆపరేషన్ సిందూర్ టైంలో భారత యుద్ధ విమానం రఫేల్ కూలిపోయినట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ స్వయంగా ఈ విషయాన్ని ధ్రువీకరించినందున కేంద్రం దీనిపై స్పందించాలని కోరారు.సీడీఎస్ అనిల్ చౌహాన్ దేశభక్తిని కూడా ప్రశ్నిస్తారా? : భారత వాయుసేన నిర్దేశిత లక్ష్యాలను ఛేదించి సురక్షితంగా తిరిగి రావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే మన యుద్ధ విమానం కూలిపోయిందన్న విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, పాకిస్థాన్‌కు చెందిన ఎన్ని యుద్ధ విమానాలు కూలిపోయాయో చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. యుద్ధ - మిగతా 2 లో

## స్వచ్ఛతా సాథీని కలిసిన ప్రధాని మోదీ




స్కూల్స్, ఆఫీసుల్లోని టాయిలెట్స్ క్లీనింగ్

7నెలల్లో రూ.2లక్షలకు పైగా ఆదాయం

టాయిలెట్స్ క్లీన్ చేస్తూ లక్షల్లో ఆదాయం

స్వచ్ఛతా సాథీ

వాష్ ఆన్ వీల్స్ ప్రచారం ప్రారంభం

## 'ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలు'

"అనేక ఏళ్లుగా కమ్యూనిస్టులు బంగాల్‌ను పాలించారు. ఆ తర్వాత వచ్చిన మమత, మా, మాతి, మనుష్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ ఆ తర్వాత రాష్ట్రాన్ని అక్రమ చొరబాట్లకు, నేరాలకు, దాడులకు అడ్డాగా చేశారు. మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు."



- బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ అమిత్ షా
- మమతా పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం
- మమతా ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించేది కూడా బంగాల్‌లోని ముస్లీం ఓట్ బ్యాంక్ కోసమేన్నారు. కోల్‌కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**'2026తో మమతా బెనర్జీ పదవీకాలం ముగుస్తుంది'**

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బంగాల్?లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం - మిగతా 2 లో

## సోషల్ మీడియాలో మల్లారెడ్డి ఏఐ వీడియో హల్‌చల్ !

- మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన ఏఐ వీడియో వైరల్
- దివంగత ప్రముఖులతో మాట్లాడినట్లు రూపకల్పన
- చాణక్యుడు, గాంధీ, కలాం వంటి వారితో సంభాషణల చిత్రీకరణ
- విద్యాసంస్థల స్థాపన, యువతకు విజ్ఞానంపై వీడియోలో ప్రస్తావన
- దేశంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయం నిర్మిస్తానని మల్లారెడ్డి మాట




## పోలీస్ సేవా పతకాలు
### ప్రకటించిన ప్రభుత్వం




వివిధ విభాగాల్లో ఎంపిక

పోలీసులు, వివిధ విభాగాల అధికారులకు సేవా పతకాలు

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా సేవా పతకాలు ప్రకటన

ఉత్తర్వులు జారీ చేసిన హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులకు వివిధ విభాగాల్లోని అందించిన సేవలకుగాను ఈ పతకాలు లభించాయి.పోలీసుశాఖలో పని చేసే గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన తొమ్మిది మందికి శౌర్య పతకం అందగా, 16 మందికి మహోన్నత సేవా పతకం, 92 మందికి ఉత్తమ సేవా పతకం, 47 మందికి కఠిన సేవా పతకం, 461 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి.అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా పతకం, నలుగురికి ఉత్తమ సేవా పతకం, మరో 17 - మిగతా 2 లో

## పైశాచికత్వం
# ఏమాత్రం తగ్గలేదు

- బాలుడి సైకిల్‌ను వైసీపీ కార్యకర్తలు లాక్కొని సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు
- "అబ్బే.. వాళ్లేమీ మారలేదు. మారరు కూడా ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో కానీ ఆ పేరుసార్థకం చేసుకోవడానికి నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు
- ఎక్స్‌లో మంత్రి లోకేశ్ ఆగ్రహం





ప్రజలు తిరస్కరించినా వైసీపీ తీరు మారలేదని, ఆ పార్టీ కార్యకర్తల పైశాచికత్వం తగ్గలేదని మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలో వైసీపీ కార్యకర్తల పిచ్చి చేష్టలకు సంబంధించిన వీడియోను ట్వీట్ చేస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏపీ మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట్లో జరిగిన శుభకార్యానికి వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేశ్ నివాసం ఉన్న మార్గంలో వెళుతున్న ఓ బాలుడి సైకిల్ ను వైసీపీ కార్యకర్తలు లాక్కున్నారు.సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఈ చర్యలతో భయపడిన బాలుడు ఏడుస్తున్నా వారు పట్టించుకోలేదు. సెల్ ఫోన్ కెమెరాలలో రికార్డు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియోను మంత్రి లోకేశ్ రీట్వీట్ చేస్తూ.. "అబ్బే.. వాళ్లేమీ మారలేదు. మారరు కూడా. ఏ ముహూర్తాన - మిగతా 2 లో

## రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీకి శ్రీకారం




రాష్ట్రంలో రేషన్ షాపుల పునః ప్రారంభం

రేషన్ షాపును ప్రారంభించి కార్డుదారులకి బియ్యం

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నాదెండ్ల

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది




అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు

కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు

దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు

# మొదటిపేజీ తరువాయి

## 'ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలు'



చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించి, మన దేశ తల్లుల, సోదరీమణులను అపహాస్యం చేస్తుందని ఆరోపించారు. అందుకే 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

**రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే ముర్షీదాబాద్ అల్లర్లు**

బంగాల్‌ను అక్రమ చొరబాట్లకు, మహిళలు, హిందువులపై దాడులకు అడ్డాగా మార్చిందని అమిత్ షా దుయ్యబట్టారు. బీఎస్ఎఫ్ కోసం అవసరమైన భూమిని టీఎంసీ ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. బీఎస్ఎఫ్‌కు అవసరమైన భూమిని కేటాయిస్తే అక్రమ చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే ఆ పార్టీ అధికారంలో ఉంటుందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని చెప్పారు. ఇటీవల జరిగిన ముర్షీదాబాద్ అల్లర్లు రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే జరిగాయని విమర్శించారు. కేంద్ర హోం శాఖ అల్లర్లను అదుపులోకి తీసుకువచ్చేందుకు బీఎస్?ఎఫ్ బలగాలను మోహరించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.c

## పోలీస్ సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం




మందికి సేవా పతకాలు దక్కాయి.విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన ఒకరికి ఉత్తమ సేవా పతకం, మరో ఐదుగురికి సాధారణ సేవా పతకాలు అందాయి.డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసులో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 14 మందికి సాధారణ సేవా పతకాలు దక్కాయి.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 15 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి.

## వైసీపీ పైశాచికత్వం ఏమాత్రం తగ్గలేదు



సైకో అని పెట్టామో కానీ ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పనిచేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ, నేటికీ, ఎప్పటికీ అదో సైకో పార్టీనే.. వాళ్ల నాయకుడు ఓ సైకో! ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీకి శ్రీకారం



పిఠాపురం రాష్ట్రంలో రేషన్ షాపుల పునః ప్రారంభం కార్యక్రమానికి పిఠాపురంలో ఆదివారం ఉదయం శ్రీకారం చుట్టారు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.రేషన్ షాపును ప్రారంభించి కార్డుదారులకి బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే వర్మ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లైస్ సెక్రెటరీ సౌరభ్ గౌర్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

**అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డపేరు**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన అందాల పోటీలపై హరీశ్‌రావు మండిపడ్డారు. "అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్, ఒకరు తనతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించడం చూశాం. కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు నిర్వహించారు తప్ప, దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన, 'హైడ్రా' వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.

# ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని యుద్ధ విమానాలు కూలిపోయాయి

### మొదటిపేజీ తరువాయి

విమానాలు కూలిపోవడం గురించి బ్లూమ్‌బర్గ్ విలేకరి సీడీఎస్ అనిల్ చౌహాన్‌ను అడిగినప్పుడు 'అవి ఎందుకు కూలిపోయాయి? ఏం తప్పులు జరిగాయన్నది ఇక్కడ చాలా ముఖ్యం' అన్నారు.ఇదే విషయాన్ని తమ నేత రాహుల్ గాంధీ చెబితే ఆయనకు వ్యతిరేకంగా అధికార పార్టీ నాయకులు తీవ్ర ప్రచారం చేశారని తెలిపారు. ఈ సిందూర్ ఆపరేషన్‌కు సంబంధించి ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం చాలా ముఖ్యమని అన్నారు. దానికి, దేశభక్తికి ముడిపెట్టొద్దని, కూలిన యుద్ధ విమానం గురించి అడిగినప్పుడు కాంగ్రెస్ నేతలను దేశభక్తి లేని వారిగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన బీజేపీ నేతలు సీడీఎస్ అనిల్ చౌహాన్ దేశభక్తిని కూడా ప్రశ్నిస్తారా? అన్నారు. గాంధీ కుటుంబాన్ని మించిన దేశభక్తులు లేరని పేర్కొన్నారు.యుద్ధ విమానాలు మాత్రం వైమానిక కేంద్రానికి తిరిగి రాలేదు : దేశ సమగ్రత కోసం ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానికి ఉందని మంత్రి తెలిపారు. వారి దేశభక్తిని ప్రశ్నించే అర్హత అధికార పార్టీ నేతలకు లేదని, ఇరుదేశాల డీజీఎంవోలు కాల్పుల విరమణ గురించి చెప్పక ముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాని గురించి ఎలా ప్రకటించారన్న దానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ సరైన సమాధానం చెప్పలేదని అన్నారు.ఎయిర్ మార్షల్ ఏకే భారతి చెప్పినట్లు పైలట్లు ఇళ్లకు సురక్షితంగా తిరిగి వచ్చినా యుద్ధ విమానాలు మాత్రం వైమానిక కేంద్రానికి తిరిగి రాలేదని, వాయు సేన అధిపతి ఏపీ సింగ్ కూడా ఇటీవల సీఐఐ సమావేశంలో మాట్లాడుతూ యుద్ధ విమానాలు, ప్రతిభావంతులైన సిబ్బంది కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల ప్రకారం ప్రస్తుతమున్న సాంకేతిక



పరిజ్ఞానాన్ని సునిశితంగా సమీక్షించుకొని భవిష్యత్తులో వేయబోయే అడుగులపై పూర్తి పారదర్శకంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# సోషల్ మీడియాలో మల్లారెడ్డి ఏఐ వీడియో హల్‌చల్!



### మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలితో తరచూ వార్తల్లో నిలిచే మాజీ మంత్రి మల్లారెడ్డి మరోమారు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఈసారి ఆయన దివంగత జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో సంభాషిస్తున్నట్లుగా రూపొందించిన ఒక కృత్రిమ మేధ (ఏఐ) వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళితే, మాజీ మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన ఒక ఏఐ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై విస్తృతంగా షేర్ అవుతోంది. ఈ వీడియోలో మల్లారెడ్డి టైమ్ మిషన్ ద్వారా ప్రయాణించి, చరిత్రలో నిలిచిపోయిన పలువురు దిగ్గజాలతో ముచ్చటిస్తున్నట్లుగా చిత్రీకరించారు. వీరిలో ఆచార్య చాణక్యుడు, గౌతమ బుద్ధుడు, మదర్ థెరిసా, స్వామి వివేకానంద, జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖులు ఉన్నట్లు వీడియోలో చూపించారు.ఈ ఏఐ వీడియోలోని సంభాషణల ప్రకారం, సదరు దివంగత ప్రముఖులు మల్లారెడ్డిని ఉద్దేశించి, "తిరుగులేని భవిష్యత్తునిచ్చే కోర్సులతో అద్భుతమైన విద్యాసంస్థలను స్థాపించు మల్లారెడ్డి, తథాస్తు. విజ్ఞానం పంచే విద్యా సంస్థలను స్థాపించు. రాజ్యాన్ని నిర్మించే విద్యావంతుల్ని తయారు చేయి. యువతని మేల్కొలిపి వారిలో విజ్ఞానం వెలిగించు. అద్భుతమైన టెక్నాలజీతో, కోర్సులతో రేపటి సమాజాన్ని నిర్మించు" అంటూ ప్రోత్సహించినట్లుగా ఉంది. దీనికి ప్రతిస్పందనగా, "మీ అందరి ఆశయాలను నిలబెడతాను. దేశంలోనే అతి పెద్ద విశ్వవిద్యాలయం నెలకొలుపుతాను. ఇది మల్లారెడ్డి మాట" అని ఆయన అన్నట్లుగా వీడియోలో పొందుపరిచారు.సాధారణంగానే తన వ్యాఖ్యలు, చేష్టలతో వార్తల్లో వ్యక్తిగా నిలిచే మల్లారెడ్డి, ఈసారి ఏఐ సాంకేతికతను వాడుకుని రూపొందించిన ఈ వీడియోతో మరోసారి విస్తృతంగా చర్చనీయాంశమయ్యారు. సాంకేతికత సాయంతో సృష్టించిన ఈ వీడియో, నెటిజన్ల నుంచి భిన్నమైన స్పందనలను అందుకుంటోంది.

# స్వచ్ఛతా సాథీని కలిసిన ప్రధాని మోదీ

### మొదటిపేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ టాయిలెట్లు శుభ్రం చేయడం ద్వారా 7 నెలల్లో లక్షాధికారి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా ఆమెను కలిశారు. ఈ క్రమంలో ఆమె సంతోషపడింది. తన వృత్తి గురించి ప్రధాని మోదీకి వివరించింది.గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచేందుకు మధ్యప్రదేశ్?లోని ఛింద్వారా జిల్లా యంత్రాంగం ఏడాది క్రితం వినూత్న ఆలోచన చేపట్టింది. టాయిలెట్లను శుభ్రంగా ఉంచేందుకు 'స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్' అనే కార్యక్రమం చేపట్టింది. స్వచ్ఛత సాథీ నేరుగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి మరుగుదొడ్లను శుభ్రం చేస్తారు. వారికి నెలకు రూ.250–రూ.300 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఇస్తాయి. అయితే హరాయ్ గిరిజన బ్లాక్ లోని ధనోరాకు చెందిన అనామిక బెల్వంషి అనే మహిళ స్వచ్ఛతా సాథీ గా పనిచేస్తోంది. ఆమె గత 7 నెలలుగా ఇదే పనిచేస్తూ రూ.2,10,000 గౌరవ వేతనాన్ని పొందింది.'గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి ఉపాధి మార్గాలు లేవు. గ్రామీణ కుటుంబాలు జీవనోపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఛింద్వాడా జిల్లా యంత్రాంగం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 'స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్' కార్యక్రమం చేపట్టింది. దీనికి కారణంగా స్వచ్ఛత సాథీగా పనిచేస్తూ గత 7 నెలల్లో రూ.2,10,000 సంపాదించాను" అని అనామిక బెల్వంషి తెలిపారు.

**మహిళను అభినందించిన మోదీ**

భోపాల్?లోని జంబోరి మైదానంలో లోక్ మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా సాధికారత మహా సమ్మేళనంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా యంత్రాంగం వినూత్న ఆలోచన 'వాష్ ఆన్ వీల్స్'ను మోదీ ప్రశంసించారు. అలాగే స్వచ్ఛతా సాథీగా పనిచేస్తూ లక్షాధికారైన అనామికను అభినందించారు. ఆమె అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పని పట్ల ఆమెకున్న ఉత్సాహం, అంకితభావాన్ని ప్రశంసించారు.

**7నెలల్లోనే లక్షాధికారి అయిన అనామిక**

'వాష్ ఆన్ వీల్స్' ఆవిష్కరణను మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్ 2024 సెప్టెంబర్ 26న



చిండి గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ ఆవిష్కరణ కింద మొత్తం 27,228 మరుగుదొడ్లను శుభ్రం చేశారు. వాటిలో 19,331 వ్యక్తిగత మరుగుదొడ్లు. స్వచ్ఛతా సాథీలు నెలకు రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు. అయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 'వాష్ ఆన్ వీల్స్' ఆవిష్కరణను అమలు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా అధికారి అగ్రిమ్ కుమార్ నేతృత్వంలో ఒక రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 'వాష్ ఆన్ వీల్స్' పనితీరును పరిశీలిస్తుంది.

**వాష్ ఆన్ వీల్స్ ప్రోగ్రామ్ అంటే ఏమిటి?**

గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల మరుగుదొడ్లు క్రమం తప్పకుండా శుభ్రం చేసి ఉండవు. ఈ సమస్యను పరిష్కరించడానికి, మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లా యంత్రాంగం ఒక ఆవిష్కరణ చేసింది. స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్స్ ప్రచారాన్ని ప్రారంభించింది.

# సరైన సమయంలో సరైన వ్యక్తులకు పదవులు వస్తాయి



### మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతిలతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ రివ్యూ ముగిసింది. అనంతరం ఎమ్మెల్సీ విజయశాంతి మీడియాతో చిట్ చాట్ చేశారు. సరైన సమయంలో సరైన వ్యక్తులకు పదవులు వస్తాయని విజయశాంతి అన్నారు. ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని చెప్పారు. మొన్నటి కమిటీలలో నా పేరు లేదు అంటే.. మరో కమిటీలో అవకాశం ఉంటుందేమో అని విజయశాంతి అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై మీనాక్షి నటరాజన్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ నేతల్లో ఉన్న విబేధాలు, వారి మధ్య నెలకొన్న సమస్యలను సరిదిద్దే పనిలో పడ్డారు మీనాక్షి.తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో వరుస మీటింగ్స్ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా నాయకులకు మీనాక్షి నటరాజన్ పలు సూచనలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక సమస్యలపై ఆరా తీస్తున్నారు.అటు మీనాక్షి నటరాజన్ సమీక్ష సమావేశాలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్, నాగర్ కర్నూల్, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. మధ్యాహ్నం తర్వాత ఎమ్మెల్సీలు, ఎంపీలతో భేటీ అయ్యారు. ఇక సాయంత్రం కార్పొరేషన్ ఛైర్మన్లతో రివ్యూ చేయనున్నారు. కొన్ని రోజులుగా గ్రౌండ్ లెవెల్ లో పార్టీ పరిస్థితులపై సమీక్షిస్తున్నారు మీనాక్షి నటరాజన్.అటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావుతో మీనాక్షి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపై ఆమె రివ్యూ చేశారు.

# రుణాల పంపిణీకి సర్వం సిద్ధం

అందించనున్నారు.ఈ ఏడాది స్కీమ్ కింద 5 లక్షల మందికి మొత్తం బడ్జెట్ రూ.6,000 కోట్లతో లబ్ధిచేకూరనుంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మే 27న ముగియనుంది. ఈ పథకానికి నాలుగు రకాల రుణాల కేటగిరీలకు మొత్తం 16.22 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల రుణాలకు అత్యధికంగా 12 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి.

## సబ్సిడీ వివరాలు

రూ. 50,000లోపు రుణాలకు: 100% సబ్సిడీ
రూ.లక్షలోపు రుణాలకు: 90% సబ్సిడీ
రూ.1%–%2 లక్షల రుణాలకు: 80% సబ్సిడీ
రూ.2%–%4 లక్షల రుణాలకు: 70% సబ్సిడీ



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సోమవారం 02-06 - 2025

## తెలంగాణలో అంగన్వాడీ టీచర్ , హెల్పర్ ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంపు..!


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
DEPARTMENT WOMEN, CHILDREN, DISABLED AND SENIOR CITIZENS (PROG.I)
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
ANITA RAMACHANDRAN,
SECRETARY TO GOVERNMENT.

**హైదరాబాద్ ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 1** :అంగన్వాడీ ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అంగన్వాడీ టీచర్ ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. లక్ష నుంచి, రూ. 2 లక్షలకు పెంపుదల చేశారు. హెల్పర్ ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచారు. అంగన్వాడీ సిబ్బంది పదవీవిరమణ వయసు 65 సంవత్సరాలు,60 ఏళ్లు దాటి వీఆర్ఎస్ తీసుకునే టీచర్ లకు, హెల్పర్ ల కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తించనున్నట్లు వెల్లడించారు.

## నేటి నుంచి రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 1. :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల లో జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్.. ఏ %×%. ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ మేధ ప్రారంభం కానుంది .మరింత వేగవంతంగా, ప్రజలకు పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలే లక్ష్యమన్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు 45,191 డాక్యుమెంట్లు స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయనుంది. స్లాట్ బుకింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. నేటి నుంచి సోమవారం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే 47 చోట్ల స్లాట్ బుకింగ్ సేవలు అమలవుతుండగా మిగిలిన 97 చోట్ల ప్రారంభిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఈ విధానం మంచి ఫలితాలను ఇస్తోందని, “స్లాట్” తో రిజిస్ట్రేషన్లు పెరిగాయని మంత్రి తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ సేవల్లో ఏఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధాను తీసుకొచ్చామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సందేహాలు తీర్చడానికి వాట్సాప్ నెంబర్ ను(82476 23578) అందుబాటులోకి తెచ్చామన్నారు.

## మంగళగిరి లో రోటరీ క్లబ్ శిక్షణ తరగతులు




### జిల్లా అధ్యక్షుడు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి

భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 1 : మంగళగిరిలో రోటరీ క్లబ్ శిక్షణ తరగతులు నిర్వహించినట్టు జిల్లా అధ్యక్షుడు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో రోటరీ క్లబ్ 3150 జిల్లా కు గాను 2025 -26 సంవత్సరానికి లర్నింగ్ అసెంబ్లీ ని హైలాండ్ రిసోర్స్ అండ్ థీమ్ పార్క్ కేఎల్ యూనివర్సిటీ లో మే 31, జూన్ 1న ,నిర్వహించినట్లు తెలిపారు డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ కాకతీయ తెలంగాణ రోటరీ క్లబ్ భువనగిరి పాల్గొన్నట్లు వివరించారు.

## స్వర్ణగిరి వేంకటేశ్వరుడి కి విశిష్ట కల్యాణ మహోత్సవం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 1** : స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామికి విశిష్ట కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం మండపంలో వేద మంగళ వాయిద్య ధ్వనుల మధ్య ,అంగరంగ వైభవంగా నిర్వహించారు. జగదేక చక్రవర్తి పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణ భరిత వజ్రాభరణాలతో సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి అర్చక స్వాములు తిరువీధి ఉత్సవ సేవ కనుల పండుగగా జరిపించారు.దేదీప్యమానంగా వెలుగొందుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులై భక్తు జనులకు కన్నుల పండగగా దర్శనం ఇచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛరణములు స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులకు నయన ఆనందకరంగా స్వామి వారి దర్శనం భాగ్యం కలిగించారు.

## శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పణ



**సిద్దిపేట, తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ని గుండనపల్లి గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ తల్లికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ నల్ల పోచమ్మ తల్లి మా కుల దైవమైనటువంటి అమ్మవారికి ఆనవాయితీగా వస్తున్నటువంటి మా కుల దైవం శ్రీ నల్ల పోచమ్మ తల్లి 12 సంవత్సరాల తర్వాత జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరుపుకొని తల్లికి బోనాలు నైవేద్యం సమర్పించడం జరిగిందని అన్నారు. తల్లి అనుగ్రహంతో మా గ్రామంలో పాడి పశువులు పాడి పంటలు సకాలంలో పండడం వలన మా యొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగై పిల్లాపాపలతో సుఖసంతోషాలతో గడుపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ముదిరాజ్ కుటుంబాలకు తల్లి అనుగ్రహం ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహిళలు బోనాలతో అంగరంగ వైభవంగా కనుల విందుగా శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నాగరాజు, కుమార్, నరేష్, భీమయ్య, సాయిలు, శ్రీను, రాజు, కనకయ్య , నరసింహులు, సత్యనారాయణ,ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, ముదిరాజ్ సంఘం మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం స్వచ్ఛంద రక్తదాన శిబిరం




**బన్సీలాల్ పేట్ (సనత్ నగర్), జూన్ 1 :** టీం పారస్ సేవ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని గాంధీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసీమియా సికిల్ సెల్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారికి ఈ శిబిరం ద్వారా 100 యూనిట్ల రక్తాన్ని అందజేశారు. సామాజిక సేవలో టీం పారస్ సేవ నాలుగేళ్లు పూర్తి చేసుకున్నదని సభ్యుడు జగదీష్ తెలిపారు. ప్రతి జూన్, డిసెంబర్ నెలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణ, ప్రతి ఆదివారం క్లాక్ టవర్ వద్ద ఉదయం బ్రేక్ ఫాస్ట్ పంపిణీ, చలికాలంలో అనాథలకు దుప్పట్ల పంపిణీ, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను ఇవ్వడం, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఔషధాలు ఇవ్వడం, క్రీడారంగంలో ఉన్న యువతకు చేయూతనందించే కార్యక్రమాలను గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. తమకు రక్తదాన శిబిరానికి సహకారం అందిస్తున్న గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లను అందించి అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి రవికాంత్, టీం పారస్ సేవ ప్రతినిధులు నితిన్ జైన్, రోహిత్ జైన్, పూజ జైన్, లలిత్ చౌదరి, పురుషోత్తం, వెంకటేష్, నాగరాజు, సతీష్, శివ, ప్రకాష్, హనుమంత రావు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక్ నగర్ లో వీకర్ సెక్షన్ వెల్ఫర్ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ బస్తీ సర్వసభ్య సమావేశం



తెలంగాణ సేన న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రైమాత్ నగర్ డివిజన్ వినాయక నగర్ బస్తి పెద్దలు సాక్షులు ఈ యొక్క తీర్మాన పత్రాన్ని బేస్ చేసుకుని. గతములో 06/08/2015 నాడు తీర్మాన పత్రంను కొంతమంది బస్తీ సభ్యులు గాని నాయకులు గాని అధ్యక్షులు గాని ఈ తీర్మానాన్ని పాటించకపోవడం వలన తిరిగి నేడు అనగా పాత తీర్మానం పత్రాలను మరియు బస్తీ సమావేశాల యొక్క తీర్మాన పత్రాల యొక్క సారాంశమును దృష్టిలో తీసుకొని బస్తీ పెద్దలందరి నిర్ణయం ప్రకారం ఈ యొక్క తీర్మానమును అనుసరించి బస్తి సమావేశాలు మరియు మాజీ అధ్యక్షులు అలాగే వినాయక్ నగర్ సభ్యులందరూ కలిసి వినాయక నగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్ కమిటీని ఏర్పాటు చేయవలెనని దీనికి శ్రీ వినాయక నగర్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ అబ్బ్రేవ్షన్ %ఢ% డెవలప్మెంట్ కమిటీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆమోదించడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్ కమిటీ ద్వారా అభివృద్ధి కార్యక్రమములు మరియు బస్తి యొక్క శాంతి భద్రతల సమస్యలు మరియు బస్తీ యొక్క సాధారణ ఎన్నికల ద్వారా (ప్రజల ద్వారా) ఎన్నుకున్నటు వంటి అధ్యక్షుడు మరియు కమిటీకీ అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర అతరా సమస్యలకు ఈ యొక్క కమిటీ చట్టబద్ధంగా సహకరించబడును బస్తీ ప్రజలకు ప్రత్యేక గమనిక : ఈ అబ్బ్రేవ్షన్ %ఢ% డెవలప్మెంట్ కమిటీ యొక్క నియమా నిబంధనలను అతిక్రమించినచో వారికి ఎటువంటి లోకాస్ నోటీస్ ఇవ్వకుండా 1/3 మెజారిటీ సభ్యుల తీర్మానం ప్రకారం లేక ఏకగ్రీవంగానైనా తీర్మానించినచో అధ్యక్షుని ఆయినా కమిటీ సభ్యులనైనా తొలగించవచ్చును. పెద్దలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏ మాణిక్యం.. వైస్ ప్రెసిడెంట్.. కేశవులు. శ్రీను.. సయ్యద్ అలీ.. జనరల్ సెక్రటరీ ఎం డానియల్.. వర్కింగ్ ప్రెసిడెంట్ బి సురేష్. ట్రెజరర్..వీ డేవిడ్.. జాయింట్ సెక్రెటరీ టి రాజు.. ఆనంద్.. మహేష్ యాదవ్.. లింగరాజు.. ఎమ్ అమృత్. తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా గుండె ల్లో ఒదిగి పోరాటాల బాటలో అమరుడు కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్

### విద్యార్థి దశ నుంచే నిరంతరం పోరాటాలు చేసి పేద ప్రజల మనసులలో నిలిచిన నాయకుడు

### పీడిత వర్గాల హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్ష కు అధికార యంత్రాంగం దిగివచ్చి హామీలు అమలు చేపించిన ఘనుడు

### 14 వ వర్ధంతి సందర్భంగా సింగన్న గూడెం చౌరస్తాలో స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన పార్టీ వర్గాలు, అభిమానులు శ్రేయోభిలాషులు.

### ఆశయ సాధన కోసం పోరాటాలు చేద్దాం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్.







**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 1** : విద్యార్థి దశ నుంచే ఎర్రజెండా గుండె ల్లో ఒదిగి ,సమస్యలపై పోరాటాలు చేసిన ,అమరుడు కామ్రేడ్ బట్టిపల్లి శ్రీనివాస్, ఆయన ఆశయ సాధన కోసం పోరాటాలు చేద్దాం అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.

ఆదివారం 14 వ వర్ధంతి సందర్భంగా సింగన్నగూడెం చౌరస్తాలో స్థూపం వద్ద ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జహంగీర్ మాట్లాడుతూ ,విద్యార్థి దశ నుంచి ఎర్ర జెండాకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, సిఐటియు కార్మిక సంఘం నాయకుడుగా, పార్టీ పట్టణ కార్యదర్శిగా సమస్యల పరిష్కారం కోసం పోరాటంలో ముందుండే నాయకుడుగా పేరు ప్రఖ్యాతలు గడించారు అన్నారు. మునిసిపాలిటీ పార్టీ పక్షాన ఫోర్ లీడర్ గా పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి గుండెల్లో నిలిచిన ప్రజా ప్రతినిధిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. పీడిత ప్రజల హక్కుల కోసం, పేదల ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, గ్రామీణ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘమైన పోరాటాలు , ఆందోళన కార్యక్రమాలకు ఒకానొక దశలో ఆమరణ నిరాహార దీక్ష పూనుకుంటే, ప్రభుత్వ యంత్రాంగం శిబిరం వద్దకు దిగి వచ్చి అక్కడికక్కడే హామీలు ఇవ్వడం సమస్యలకు పరిష్కారం మార్గం చూపడం ఆయన పోరాటం స్ఫూర్తి దాయకం అన్నారు. సింగన్నగూడెం, హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీలకు ఇంటి పట్టాలను అమర నిరాహార దీక్షతో సాధించడం జరిగింది అని అన్నారు. 700 సర్వే నెంబర్ మాగ్దంపల్లి రోడ్డులో 105 మందికి పట్టాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీనివాస్ సతీమణి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ, అమరులు గా 14 సంవత్సరాలు గడుస్తున్న కళ్ళ ముందు కదలాడుతున్నట్టుగా ఉందని, కొన్ని సందర్భాలలో తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సమస్యలు పరిష్కారం కై నిరంతరం ప్రజల మధ్య గడిపే వారిని తెలిపారు.కర్షక ,కార్మిక, విద్యార్థి ,పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి, పెన్షన్ లు రేషన్ కార్డులు ,ఇళ్ల స్థలాలు సాధించిన యోధుడు బట్టుపల్లి అన్నారు.. జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, దాసరి పండు, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, జిల్లా సిపిఎం నాయకులు దయ్యాల నరసింహ, సిర్పంగి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి. ఈర్ల ముత్యాలు, కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందేల ఎల్లయ్య, కల్లూరి నాగమణి ,వోల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దండుగిరి ,చింతల శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొత్త లలిత ,దండు పద్మారావు దండు యాదగిరి గంధమల్ల మల్లన్న, బాలమణి దండు స్వరూప ,దండు హేమలత, గౌటీ మంగ ,బట్టిపల్లి నవీన్ కుమార్ ,దండు దినేష్, బట్టుపల్లి సాయి ,బట్టుపల్లి వినయ్ ,బట్టు కొండయ్య తదితరులు పాల్గొన్నారు .

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి ఆదివారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి,ఈ సందర్భంగా మర్కుక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ దయ తో అందరూ బాగుండాలని,మా కోరిక మేరకు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫాక్స్ వైస్ చైర్మన్ బాల రాజు,ఏ ఏం సీ మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్,,తాజా మాజీ ఎంపీపీ తండా పాండు గౌడ్, మాజీ జడ్పీటీసీ రామచంద్రం,నూనె కుమార్ యాదవ్, మ్యాకల కనకయ్య ముదిరాజ్, కృష్ణారెడ్డి, అలేటి సంతోష్ రెడ్డి,రాములు గౌడ్,రాజిరెడ్డి, గడ్డం ప్రసాద్,కనకయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## బట్టుపల్లి కి నివాళులు అర్పించిన సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 1.:** సిపిఎం నాయకుడు బట్టుపల్లి శ్రీనివాస్ 14.వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు ఘనంగా నివాళులర్పించారు. భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బట్టుపల్లి అనురాధ జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ తుంగ తిరుపతి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగకి ఘనస్వాగతం



**తెలంగాణ సేన న్యూస్** :జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ అంబేద్కర్ నగర్ నుంచి ఎమ్మార్పీఎస్ నాయకుల వరంగల్ కీ బయలుదేరిన మాదిగ దండోరా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ గారికి అభినందనలు గణ స్వాగతం తెలపడానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాదిగ జూబ్లీహిల్స్ కాన్స్టెన్సీ ఇంచార్జి పల్లె నరషింగ్‌రావు,మాదిగ సాయి, మాదిగ మహేంద్ర,మాదిగ ప్రేమ్ కిరణ్,మాదిగ ఆదిత్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు చర్చలు అంటుంటే చంపుతా అని కేంద్రం అంటోంది

### ప్రొఫెసర్ హరగోపాల్



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: మావోయిస్టులు చర్చలు అంటుంటే చంపి తీరుతా అని కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తోంది అని ప్రొఫెసర్ జి. హరగోపాల్ అన్నారు.పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన సదస్సు లో ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభోపన్యాసం చేశారు. గుండెకోట్ అటవీ ప్రాంతం లో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన వారి సంస్మరణ లో భాగంగా ఈ సదస్సు ఏర్పాటు చేశారు. సభలో ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపినాథ్ , విరసం నాయకుడు పాణి, సి ఎల్ సి నాయకుడు లక్ష్మణ్ లతో పాటు ఆత్రం భుజంగరావు, బురం అభినవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని గుండెకోట్ ఎన్ కౌంటర్ లో చనిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్రకమిటి కార్యదర్శి నంబాళ్ల కేశవరావు తో సహా ఇతరులు అందరికీ నివాళులు అర్పించారు. ఇవాళ చరిత్ర వేగంగా మారిపోతున్నది. ప్రజాస్వామ్యంప్రమాదంలోపడింది అని సభలో వక్తలుఅభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత కొంతకాలంగా పాలకులు అనుసరిస్తున్న విధానాలతో దేశం ఒక విచిత్రమైన సంక్షోభం లోకి పడిపోతోంది అన్నారు విరసం నాయకులు పాణి. ఈ పరిస్థితి లో ప్రజలు ప్రజా సంఘాలు హక్కుల సంఘాలు శాంతి చర్చలు జరగాలని కోరుతుంటే ప్రభుత్వం అణచివేతనే నమ్ముకుంటున్నది అన్నారు. అదేమిటిఅని ప్రశ్నిస్తున్న వారిని నిర్మూలిస్తా అంటున్న కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిని ప్రతిఒక్కరు ఖండించాలని సభలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పులు విరమణ పాటిస్తామని ప్రకటించినా ప్రభుత్వం మాత్రం తుపాకీతోనే పరిష్కరిస్తామని అనడం అమానవీయం అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదు ఆదివాసీలది. ప్రజలది . ప్రజల కోసం ఆదివాసుల క్షేమం కోసం శాంతి చర్చలు జరగాలని సమాజం కోరుతున్నది . సమాజ భవిష్యత్తు కోసం శాంతి చర్చలు జరగాలి శాంతి నెలకొనాలి అని ఎవరు ఎన్ని చెప్పినా కేంద్రం వినేస్థితి లో లేదూ అన్నారు పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక నాయకుడు ఎన్ రవి అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న హింస కొనసాగరాదని సమాజం ఖచ్చితం దీన్ని వ్యతిరేకించాలి అని ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సంపద కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న కేవలం ఆదివాసులకే కాదు సమస్యల్లో ఉన్న ప్రతి ఒక్కరి తరపున పోరాడుతున్న మావోయిస్టులను నిర్మూలించడం తన లక్ష్యం గా కేంద్రం ప్రకటించడం రాజ్యాంగ స్ఫూర్తి ని కాలరాయడమే అన్నారు వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్. పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక నాయకుడు ఎన్. రవి మాట్లాడుతూ. .. గుండె కోట్ బూటకపు ఎన్ కౌంటర్ లో మృతుల శవాలను బంధువులకు అప్పగించడానికి అంగీకరించకపోవడమే కాదు కర్మ కాండ జరుపుకోడానికి కూడా ఆంక్షలు పెట్టడం ఎంత దుర్మార్గమో అర్థం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

# రెండు రాష్ట్రాల్లోనూ ముదిరాజులకు తీరని అన్యాయం



**బన్సీలాల్ పేట్ (సనత్ నగర్), జూన్ 1 :** జనాభా ప్రకారం అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు రాజకీయపరంగా అన్యాయం చేస్తున్నాయని ముదిరాజ్ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు దొడ్ల సదానంద అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని ముదిరాజ్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏపీ ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఏపీ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కొర్న వెంకటనారాయణ రావు ముదిరాజ్ మాట్లాడుతూ ఏపీలో 16.5 లక్షల జనాభా కలిగిన ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముదిరాజులకు గత ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు గాని, నామినేటెడ్ పదవి గానీ ఇవ్వలేదని అన్నారు. ముదిరాజులను బిసి గ్రూప్ డి నుండి ఏ కు మార్చాలన్న దీర్ఘకాలిక డిమాండ్ కూడా ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ముదిరాజుల సమస్యల పరిష్కారానికి జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ ఏపీ ప్రధాన కార్యదర్శులు గుడాల సత్యనారాయణ, వల్లిబోయిన రాజు, పి. శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్ రావు, మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ప్రకాష్, శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

# అనాథలు, సంచారజాతులకు దుస్తులు & ఔషధాలు పంపిణి



**సికింద్రాబాద్, తెలంగాణ సేన :** హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన పుటపాతులే జీవనాధారంగా జీవనం సాగిస్తున్న అనాథలు, నిరుపేదలు, సంచార జాతుల వారికి దుస్తులు, దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసి వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఔషధాలను అందించి, ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు ప్రథమ చికిత్సను అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.

# సెకండ్‌హ్యాండ్ స్మోకింగ్ నుంచి రక్షణ పొందాలంటే ఎలాంటి మార్గాలు అనుసరించాలి..?




సెకండ్‌హ్యాండ్ స్మోకింగ్ నుంచి ముప్పు నుంచి మనల్ని మనం, మన ప్రియమైన వారిని రక్షించుకోవడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు: పొగతాగడం మానేయండి: పొగతాగేవారు ఈ అలవాటును మానేయడం ద్వారా వారి ఆరోగ్యానికి మాత్రమే కాదు, చుట్టూ ఉన్నవారి ఆరోగ్యానికి కూడా మేలు చేసినవారవుతారు. ఇంట్లో పొగతాగవద్దు: ఇంటి లోపల పొగతాగడం వల్ల ఆ పొగ ఇంట్లో అన్ని గదులలో వ్యాపించి, పిల్లలు, పెద్దలు అందరికీ హానికరం. కాబట్టి ఇంట్లో పొగతాగవద్దు. వాహనాల్లో పొగతాగవద్దు: వాహనాల్లో పొగతాగడం వల్ల పొగ వేగంగా వ్యాపిస్తుంది, ఇది అత్యంత ప్రమాదకరం, ముఖ్యంగా పిల్లలు ఉన్నప్పుడు. పిల్లలకు పొగ గురించి తెలియజేయండి: పొగ తాగడం వల్ల కలిగే నష్టాలను పిల్లలకు వివరించండి, తద్వారా వారు పొగకు దూరంగా ఉంటారు. పొగతాగిన తర్వాత శుభ్రత: పొగతాగిన తర్వాత శరీరాన్ని శుభ్రం చేసుకోవడం, దుస్తులు మార్చుకోవడం వల్ల పొగ మిగుళ్లు తగ్గుతాయి. పొగ మానడానికి సహాయం తీసుకోండి: పొగ మానడం కష్టమైనప్పటికీ, వైద్యులను సంప్రదించి సహాయం పొందడం ద్వారా ఈ అలవాటును పూర్తిగా వదిలించుకోవచ్చు. సెకండ్‌హ్యాండ్ స్మోకింగ్ వల్ల కలిగే ఆరోగ్యపరమైన సమస్యలను తగ్గించడానికి, ఈ సూచనలను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించవచ్చు.

# రెండోరోజూ నష్టాల్లో సూచీలు



ముంబై, మే 28 : స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టపోయాయి. ఎఫ్ఎంసీజీ రంగ సంస్థ ఐటీసీ షేరు కుదేలవడం మొత్తం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. ఒక దశలో 300 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 239.31 పాయింట్లు కోల్పోయి 81,312.32 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 73.75 పాయింట్లు కోల్పోయి 24,752.45 వద్ద స్థిరపడింది. ఈవారంలోనే జీడీపీ గణాంకాలతోపాటు పారిశ్రామిక సూచీ విడుదలకానుండటంతో మదుపరులు అప్రమత్తకు మొగ్గుచూపారు. ఫలితంగా ఎఫ్ఎంసీజీ, వాహన, ఫార్మా రంగ షేర్లు పతనం చెందగా..బ్యాంకింగ్, పీఎస్‌యూ, మీడియా, ఎనర్జీ రంగ షేర్లు కదంతొక్కాయి. బ్రిటిష్ మల్టినేషనల్ బీఏటీ సంస్థ ఐటీసీలో తన వాటాను 2.5 శాతం మేర తగ్గించుకుంటున్నట్టు ప్రకటించడంతో ఐటీసీ షేరు కుప్పకూలింది. ఒక దశలో ఐదు శాతానికి పైగా నష్టపోయిన షేరు చివరకు 3 శాతం నష్టపోయింది. దీంతోపాటు ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లె, అల్ట్రాటెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా షేర్లు పతనం చెందాయి. కానీ, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా ఎఫ్ఎంసీజీ 1.33 శాతం నష్టపోగా, మెటల్, వాహన, కన్స్యూమర్ డ్యూరబుల్, కమోడిటీస్ షేర్లు దిగువముఖం పట్టాయి. కానీ, ఆర్థిక సేవలు, ఇండస్ట్రియల్స్, టెలికాం, బ్యాంకింగ్, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.

# డీ-మెర్జ్ కానున్న బీఏఎస్ఎఫ్

BASF

ప్రముఖ పురుగుల మందుల తయారీ సంస్థ బీఏఎస్ఎఫ్.. దేశీయ మార్కెట్లోకి మరో రెండు రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చింది. వరి పంటపై వచ్చే పాముపొడ తెగులు నివారణ కోసం వాలెక్సియోతోపాటు సుడి దోమను నియంత్రించే శిలీంద్రనాశిని మిబెల్యాను ప్రవేశపెట్టినట్టు కంపెనీ బిజినెస్ డైరెక్టర్ గిరిధర్ తెలిపారు. వీటిలో వాలెక్సియో 60 ఎంఎల్ ధర రూ.1,750గాను, మిబెల్యా 120 ఎంఎల్ ధర రూ.1.090గా నిర్ణయించింది. వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ప్రతియేటా 2 ఉత్పత్తుల చొప్పున 10 రకాల కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తుల విభాగాన్ని వేరుచేసే ప్రక్రియ కొనసాగుతున్నదని, వచ్చే 18 నుంచి 24 నెలల్లో ఇది పూర్తికానున్నట్టు చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు ప్రాణ సమానులైన

# కాంగ్రెస్ పార్టీ అభిమానులకు మండల కమిటీ విన్నపం





**కొత్తగూడ తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు మన అభిమాన నాయకురాలు. డా"ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రేపు అనగా 02 /06/2025 సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా కార్యక్రమం గంగారం మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ను నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి కొరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అత్యుత్తమైన వివిధ వినుట్లను ప్రవేశపెట్టిన పథకం ఇది కనుక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జూన్ 2న కేటగిరి 1 కేటగిరి 2 గంగారం మండల కేంద్రంలోని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది

కనుక గంగారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ వైస్ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్లు మాజీ వార్డ్ నెంబర్లు సీనియర్ నాయకులు మహిళా నాయకులు యుత్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు తాత్విక మిత్రులు ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా సోదరులు మీడియా కోఆర్డినేటర్లు ఎన్ రోలర్లు కార్యకర్తలు సీతక్క అభిమానులు సకాలంలో హాజరై ఈ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమును విజయవంతం చేయవలసిందిగా గంగారం మండల కాంగ్రెస్ పార్టీ విన్నవిస్తుంది

కావున నోట్ పార్టీ నాయకులు సమయపాలన పాటించి సకాలంలో హాజరు కావాలి గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ గుండగాని శ్రీధర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్.

# ఖరీఫ్‌లో రైతాంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి



**తెలంగాణ సేన :** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానం కేంద్రంలో ప్రెస్ మీట్ లో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ వచ్చి రైతుల మీద పడుతున్నది. గతంలో కంటే ఈ సారీ ఋతుపవనాలు వస్తున్నాయి, ఏటేటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 70 లక్షల రైతులు ఉన్నారు. ఒక కోటి 30 లక్షలు ఎకరాలలో భూముల లో సాగు అవుతున్నది. తెలంగాణలో దాదాపుగా 60 లక్షల ఎకరాలు 50 లక్షల ఎకరాలలో పత్తి మిగతా 30 లక్షల ఎకరాలలో మినుము, పెసర, వేరుశనగ, మొక్కజొన్న, కందులు, సోయాబీన్ తదితర పంటలు సాగు చేస్తున్నారు. కౌలు రైతులు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉన్నారు వీరికి అందరి రైతుల సమస్యలతో పాటు భూమి కౌలు అధికంగా పడుతుంది. రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతు భరోసా కొరకు రైతులు ఎదురుచూస్తున్నారు జూన్ నెల వస్తున్నప్పటికీ రైతు భరోసా కు సంబంధించిన మాటనే ప్రభుత్వం మాట్లాడడం లేదు. రైతులు దుక్కులు దున్ని సదును చేసుకోవడానికి రైతుల చేతుల్లో ఒక్క రూపాయి లేదు బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో తీసుకుందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు పెట్టుబడి ఖర్చుల కొరకు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. ప్రభుత్వం వరి, పత్తి తదితర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసి ఉన్నది. ఒకవైపు వివిధ కంపెనీల పేరుతో తీసుకొచ్చి నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారు. యాసంగిలో చేతికొచ్చిన వడ్ల కొనుగోలు పూర్తి కానే లేదు ఎక్కడ చూసినా వరికల్లాలలో కుప్పలు కుప్పలుగా నేటికి ఉన్నాయి. రైతు భరోసానిధులు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో విడుదల చేయాలి. నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలి. కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సహాయాన్ని అందించాలి. యాసాంగిలో మిగిలి పోయిన వరి ధాన్యాన్ని పంటను వెంటనే కొనుగోలు చేయాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్ జాయింట్ సెక్రటరీ ఇంద్రసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గుడ్‌న్యూస్.. వరికి మద్దతు ధర పెంచిన కేంద్ర ప్రభుత్వం



ఎ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతులకు ప్రభుత్వం వరాలు ప్రకటించింది. ఎమ్మెస్పీ 50శాతం పెంచింది. కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. గత పది పదకొండేళ్లలో ఖరీప్ పంటలకు ఎమ్మెస్పీ భారీగా పెరిగిందన్నారు. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు ఎమ్మెస్పీ పెంపునకు ఆమోదం చెప్పింది.

**ఎ నైరుతి రుతుపవనాల ప్రభావం..**

**మూడురోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు..!**

2025-26 ఖరీఫ్ సీజన్‌కు వరికి క్వింటాల్‌కు రూ.69 మద్దతు పెంచింది. తాజాగా పెంపుతో రూ.2,369 పెరిగిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కేటాయించినట్లు పేర్కొన్నారు. జొన్నలు క్వింటాల్‌కు రూ.328, సజ్జలు క్వింటాల్‌కు రూ.150, రాగులు క్వింటాల్ రూ.596, మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.175 పెంచినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. కందిపప్పు క్వింటాల్‌కు రూ.450, పెసర్లు క్వింటాల్‌కి రూ.86, మినుములు క్వింటాల్ రూ.400, వేరుశెనగ క్వింటాల్ రూ.480 పెంచినట్లు వివరించారు.

**ఎ పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో రేపు మాక్‌డ్రిల్స్..**

**ప్రజలను అప్రమత్తం చేసిన కేంద్రం**

పొద్దుతిరుగు క్వింటా రూ.441, సోయాబీన్ క్వింటా రూ.436, కుసుములు క్వింటా రూ.579, వలిసెలు క్వింటాల్‌కి రూ.820, పత్తి క్వింటాల్‌కు రూ.589 పెంపు, నువ్వులు క్వింటాల్‌కు రూ.579 పెంచినట్లు చెప్పారు. అలాగే, బద్వేల్-నెల్లూరు నాలుగు వరుసల రోడ్డుకు రూ.3,653 కోట్లు కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ కృష్ణపట్నం ఓడరేవుకు, హెచ్‌హెచ్67లోని ఓ భాగానికి ఓడరేవు కనెక్టివిటీ, ఆంధ్రప్రదేశ్‌లోని మూడు పారిశ్రామిక కారిడార్ల కలుపనున్నది. దాదాపు సుమారు 108 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారి నిర్మాణం జరుగనుండగా.. వార్ధా-బల్లార్షా నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది.

# పారిశ్రామికం డీలా.. ఎనిమిది నెలల కనిష్ఠస్థాయికి పడిపోయిన వృద్ధి



పారిశ్రామిక రంగం డీలా పడింది. మోదీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు తీసుకుంటున్న చర్యలు ఉత్తవేనని తేలిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని కేంద్ర సర్కారు చెప్తున్న మాటలకు, గణాంకాలకు పొంతనలేకుండా పోయింది. మొన్నటికి మొన్న కీలక రంగాలు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోగా..తాజాగా పారిశ్రామిక రంగం ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఏప్రిల్ నెలకుగాను పారిశ్రామిక రంగంలో వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. తయారీ రంగంలోపాటు గనులు, విద్యుత్తు రంగాలు నిరాశాజనక పనితీరుతో ఐఐపీ డీలా పడింది. న్యూఢిల్లీ, మే 28 : పారిశ్రామికం మళ్లీ పడకేసింది. ఆర్థిక వృద్ధిలో నాలుగో స్థానానికి చేరుకోనున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోదీ సర్కార్‌కు పారిశ్రామిక ప్రగతి రూపంలో గట్టి షాక్ తగిలింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే ఢీలాపడింది. రికార్డు స్థాయిలో పెరుగుతూ వచ్చిన పారిశ్రామిక ప్రగతికి బ్రేకులు పడ్డాయి. తయారీ రంగంతోపాటు గనులు, విద్యుత్ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో ఐఐపీ ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఏప్రిల్ నెలలో కేవలం 2.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే సగానికి సగం పడిపోయింది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. మార్చి నెలలో నమోదైన వృద్ధిరేటును మళ్లీ సవరించింది. గతంలో 3 శాతంగా ఉంటుందని అంచనాను విడుదల చేసిన గణాంకాల శాఖ ఈసారి దీనిని 3.9 శాతానికి సవరించింది.

ఢీలా పడిన తయారీ, గనులు

దేశ వృద్ధి, పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న తయారీ రంగంలో నిస్తేజం ఆవహించింది. గత కొన్ని నెలలుగా పరుగులు పెట్టిన తయారీ రంగం వెనుకంజవేసింది. గత నెలకుగాను ఈ రంగంలో వృద్ధి 3.4 శాతానికి పరిమితమైంది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 4.2 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది. దీంతోపాటు గనుల రంగంలో వృద్ధి ప్రతికూలానికి పడిపోయింది. దేశవ్యాప్తంగా ఉన్న గనుల్లో ఖనిజ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో గత నెలకుగాను ఈ రంగంలో వృద్ధి మైనస్ 0.2 శాతానికి పడిపోయింది. అంతక్రితం ఏడాది ఇది 6.8 శాతంగా నమోదైంది. అలాగే విద్యుత్ రంగంలో వృద్ధి ఒక్క శాతానికి పరిమితమైంది. ఏప్రిల్ 2024లో ఇది 10.2 శాతంగా ఉన్నది.

**క్యాపిటల్ గూడ్స్ సెగ్మెంట్ ఫర్వాలేదు..**

ఇతర రంగాలతో పోలిస్తే క్యాపిటల్ గూడ్స్ రంగం అంచనాలకుమించి రాణించింది. గత నెలలో ఈ రంగంలో వృద్ధి 20.3 శాతంగా నమోదైంది. ఏడాది క్రితం ఇదే నెలలో నమోదైన 2.8 శాతంతో పోలిస్తే భారీగా పెరిగింది. ఏడాది క్రితం ఇదే నెలలో 10.5 శాతం వృద్ధిని కనబరిచిన కన్స్యూమర్ డ్యూరబుల్ విభాగం ఈసారికిగాను 6.4 శాతంతో సరిపెట్టుకున్నది. మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలు కూడా పడకేశాయి. ఈ రెండు విభాగాలు నాలుగు శాతం వృద్ధితో సరిపెట్టుకున్నాయి. గతేడాది వచ్చిన వృద్ధి 8.5 శాతంతో పోలిస్తే సగానికి సగం పడిపోయింది. ప్రాథమిక వస్తువులు 0.4 శాతం మాత్రమే కనబరిచాయి.

**కీలక రంగాలది అదే దారి**

కీలక రంగాలు ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఏప్రిల్ నెలకుగాను ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి పడిపోతూ 0.5 శాతంగా నమోదైంది. క్రూడాయిల్, సహజ వాయువు రంగాలు ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కారణం. ప్రతీకార సుంకాలపై అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో గతేడాది 4.6 శాతంగా నమోదైన వృద్ధి ఈసారి తిరోగమన బాటపట్టింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332